క్లుప్తంగా

డ్రాయింగ్‌లో మెరిసిన కలెక్టర్ కుమార్తె శ్రేయాలి



ప్రశంసాపత్రం అందుకుంటున్న కలెక్టర్ కుమార్తె శ్రేయాలి

శ్రీకాకుళం న్యూకాలనీ: ఇస్కాన్ సంస్థ నిర్వహించిన పోటీల్లో వాడాడలో ఉన్న ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌కు చెందిన విద్యార్థులు మెరిశారు. ఎస్సె రైటింగ్ పోటీల్లో ఎం.యోచన (8వ తరగతి) మొదటి స్థానం, ఫ్యాన్సీ డ్రెస్ పోటీల్లో డి.శాన్విత(4వ తరగతి) మొదటి స్థానంలో నిలవగా, డ్రాయింగ్ కాంపిటీషన్‌లో శ్రేయాలి (5వ తరగతి) ద్వితీయ స్థానం, వక్తృత్వంలో పి.రెహన్‌ఖాన్ (6వ తరగతి) తృతీయ స్థానంలో నిలిచి పతకాలు, ప్రసంశాపత్రాలు సాధించారు. శ్రేయాలి జిల్లా కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్ కుమార్తె కావడం విశేషం. విద్యార్థులను స్కూల్ డైరెక్టర్ ముద్దాడ సత్యప్రసాద్, ప్రిన్సిపాల్ తరిని అర్జున్‌చక్రవర్తి తదితరులు అభినందించారు.

పాఠశాలలో పుస్తకాల పండుగ

జి.సిగడాం: నిద్దాం పంచాయతీ అద్వాన్నంపేట ఎంపీపీ పాఠశాలలో శుక్రవారం పుస్తకాల పండుగను నిర్వహించారు. ఒకటి నుంచి ఐదో తరగతి విద్యార్థులు రంగురంగుల పుస్తకాలను ప్రదర్శించారు. ప్రధానోపాధ్యాయరాలు కె.అరుణకుమారి, పాఠశాల చైర్మన్ దామోదరావు ఉన్నారు.

ఫణికుమార్‌కు అవార్డుల ప్రదానం

రణస్థలం: పైడిభీమవరం గ్రామానికి చెందిన డాక్టర్ ఆకెళ్ల ఫణికుమార్‌శర్మకు జ్యోతిష్య జ్ఞాన రత్న, జ్యోతిష్య శ్రేష్ఠం, ఆస్ట్రలాజికల్ ఫేమ్ అవార్డులను అందుకున్నారు. తిరుపతిలోని గోల్డెన్ తులిప్ హోటల్‌లో అంతర్జాతీయ అస్ట్రాలజీ ఫెడరేషన్ అధ్వర్యంలో వేదాంగ, మంత్ర జ్యోతిష్యంపై శుక్రవారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ప్రపంచ జ్యోతిష్యంపై లైవ్ టాకింగ్ షో నిర్వహించారు. ఈ లైవ్‌లో జ్యోతిష్యంపై జరిగిన బహిరంగ చర్చలో ఉత్తమ ప్రతిభ కనబర్చినట్లు ఫణికుమార్ తెలిపారు. అవార్డులను టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, ఎంపీ ఎం.గురుమూర్తి అవార్డులను ప్రదానం చేసినట్టు ఆయన తెలిపారు.

తంగి సేవలు మరువలేనివి

శ్రీకాకుళం పాతబస్టాండ్: న్యాయవాద వృత్తిలో దివంగత తంగి సత్యనారాయణ అందించిన సేవలు మరువలేనివని బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు, న్యాయశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ ఎన్ని సూర్యారావు అన్నారు. శుక్రవారం తంగి సత్యనారాయణ 94వ జయంతి సందర్భంగా బార్ అసోసియేషన్ భవనంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సత్యనారాయణ కుమారుడు తంగి చంద్రశేఖర్, రాష్ట్ర బార్ కౌన్సిల్ మెంబర్ గేదెల వాసుదేవరావు, సీనియర్ న్యాయవాదులు కూన అన్నం నాయుడు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాన కృష్ణచంద్, శిష్టు రమేష్, లోలుగు వెంకటరమణ, సనపల హరి, తంగి శివప్రసాద్, ఎల్వీ రమణ, జల్లు తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

మరోసారి జిల్లా బీజేపీ అధ్యక్షుడిగా బిర్లంగి

శ్రీకాకుళం న్యూకాలనీ: భారతీయ జనతా పార్టీ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షునిగా బిర్లంగి ఉమామహేశ్వరరావు మరోసారి నియామకమయ్యారు. ఏపీ బీజేపీ చీఫ్‌గా దగ్గుబాటి పురందేశ్వరి నియామకమైన తర్వాత అన్ని జిల్లాలకు పార్టీ అధ్యక్షులను నూతనంగా నియమిస్తున్నారు. ఇందులో భాగంగా పార్టీ పటిష్టతకు మెరుగైన సేవలు అందిస్తున్న బిర్లంగిని మరోసారి పునర్నియామకం చేశారు.

11న విధుల బహిష్కరణ

శ్రీకాకుళం పాతబస్టాండ్: ఉత్తరప్రదేశ్‌లో న్యాయవాదులపై దాడులకు నిరసనగా ఈనెల 11న న్యాయవాదులు విధులు బహిష్కరించనున్నట్టు జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, న్యాయశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ ఎన్ని సూర్యారావు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు.

భక్తిశ్రద్ధలతో పూజలు



పాతశ్రీకాకుళంలో క్యూలైనులో ఉన్న భక్తులు



సంతోషిమాతకు హారతి ఇస్తున్న అర్చకులు

శ్రీకాకుళం కల్చరల్: శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకొని నగరంలోని అన్ని ఆలయాల్లో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. చిందత్తనాథ క్షేత్రంలో వెలసిన గాయత్రీ మాతకు సామూహిక కుంకుమ పూజలు జరిగాయి. అమ్మవారికి రాహుకాల దీపాలతో పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ట్రస్టు సభ్యులు, జయలక్ష్మీ మాతృమండలి సభ్యులు పాల్గొన్నారు. నానుబాల వీధిలో వేంచేసిన విజయదుర్గా అమ్మవారిని విద్యాలక్ష్మీగా అలంకరించారు. అర్చకులు ఆరవెల్లి సూర్యనారాయణ శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి పూజలు, అభిషేకాలు జరిగాయి. పాత శ్రీకాకుళంలో వెలసిన సంతోషిమాత అమ్మవారి ఆలయంలో అర్చకులు మోదుకూరి కిరణ్‌శర్మ నేతృత్వంలో సామూహిక కుంకుమ పూజలు జరిగాయి. దేవాదాయశాఖ పరిధి చిన్నబజారులోని దూదివారి వేంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా మహాలక్ష్మీ అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. అర్చకులు శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో అమ్మవారికి కుంకుమ పూజలు నిర్వహించారు. పాతబ్రిడ్జి వద్దనున్న దుర్గాదేవి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు, పూజలు నిర్వహించారు. అర్చకులు ప్రసాద్ ఆధ్వర్యంలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.



దుర్గాదేవికి అలంకరణ

లలితాదేవికి ప్రత్యేక పూజలు

ఎచ్చెర్ల క్యాంపస్: కె.కె.పేటలోని లలితా దేవి అమ్మవారికి నవమి శుక్రవారం సందర్భంగా ప్రత్యేక పూజలు జరిగాయి. పంచామృతాలతో అభిషేకం, కుంకుమార్చన ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



ఎచ్చెర్ల క్యాంపస్: ప్రత్యేక అలంకరణలో లలితాదేవి



విశేష అలంకరణలో మహాలక్ష్మీ అమ్మవారు



చిందత్తక్షేత్రంలో గాయత్రీ మాత

సీఎం జగన్ కోసం సైనికుల్లా పనిచేయాలి



కార్యకర్తలు, నాయకులతో ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

• ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

జి.సిగడాం: రానున్న ఎన్నికల్లో కూడా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకోవడానికి వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలందరూ సైనికుల్లా పని చేయాలని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ పిలుపునిచ్చారు. జాడ గ్రామంలో ఆత్మీయకలయిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో ప్రతిఒక్కరూ సమన్వయంతో పని చేస్తూ పార్టీని మరింత బలోపేతం చేయాలన్నారు. ప్రతి కార్యకర్తకు అన్నివిధాలుగా అండగా ఉంటూ వారి సమస్యలను పరిష్కారం చేసే దిశగా పని చేస్తున్నామన్నారు. సీఎం జగన్ తన పాదయాత్రలో ఇచ్చిన హామీల్లో 98 శాతం అమలు చేసిన ఘనత వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. పేదలకు మేలు జరగకుండా ఉండేందుకు తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు లేని పోని ప్రచారాలు చేస్తున్నారని వాటిని పార్టీ కార్యకర్తలు, కన్వీనర్లు, గృహసారథులు తిప్పికొట్టాలన్నారు. జగనన్న అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను కొన్ని మీడియాసంస్థలకు ప్రజలకు చూపకుండా అసత్యాన్ని ప్రచారం చేయడం మంచి పద్ధతి కాదన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. సమావేశంలో మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, జడ్పీటీసీ సభ్యుడు కాయల రమణ, జేసీఎస్ కన్వీనర్ డోల వెంకటరమణ, ఎంపీటీసీ సభ్యులు పెద్ది శ్రీనివాసరావు, బాలి అప్పలసూరి, చిక్కాల ధర్మారావు, కోరాడ అచ్చెరావు, కోర్రాయి అప్పారావు, శ్రీనివాసరావు, అదినారాయణ, రాము, తాతరావు, కోరాడ కేశ్వరరావు, లక్ష్మణరావు, ఇజ్జి కోటి, పంచాయతీ కార్యదర్శి గౌరీ, వీఆర్వో నీలకంఠం, వలంటీర్లు పాల్గొన్నారు.

ప్రభుపాదుల జీవితం ఆధ్యాత్మికమయం

శ్రీకాకుళం కల్చరల్: ప్రభుపాదుల జీవితం ఆధ్యాత్మికమయంగా ఉంటుందని ఇస్కాన్ జగన్నాథ మందిరం నిర్వాహకులు లక్ష్మీపతి అన్నారు. స్థానిక పొన్నాడ బ్రిడ్జి వద్దనున్న ఇస్కాన్ జగన్నాథ మందిరంలో గత మూడు రోజులుగా జరుగుతున్న శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో భాగంగా అభయచరణారవింద భక్తి వేదాంత స్వామి(ప్రభుపాదుల) జీవిత విశేషాలను శుక్రవారం వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 900 ఇస్కాన్ మందిరాల స్థాపన జరిగాయన్నారు. అంతర్జాతీయ కృష్ణ చైతన్య సంఘం ఏర్పాటు చేసి, అందరిలో కృష్ణతత్వం పెంపునకు కృషి చేశారని పేర్కొన్నారు. ఇక్కడి మందిరంలో ప్రతీ ఆదివారం 300 మందికి అన్నప్రసాద వితరణ దాతల సహకారంతో జరుగుతోందన్నారు. అనంతరం దర్శన హారతి, భజనలు, కీర్తనలు జరిగాయి. అలాగే ప్రముఖ సినీ గాయకుడు భారతి రమేష్ ఆధ్వర్యంలో భక్తి గీతాలు ఆలపించారు.

క్విజ్ పోటీల్లో విద్యార్థి ప్రతిభ

రణస్థలం: మండల కేంద్రంలోని ఐరిస్ పాఠశాల విద్యార్థి రూహన్ సాయి జాతీయస్థాయి క్విజ్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చి బహుమతి అందుకున్నట్లు కరస్పాండెంట్ కె.హరిక్రిష్ణ తెలిపారు. విశాఖలోని ఆంధ్రా యూనివర్సిటీలో బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు శుక్రవారం నిర్వహించిన పోటీల్లో 450 మంది విద్యార్థులు పాల్గొనగా రూహన్‌సాయి ఉత్తమ ప్రతిభ కనబర్చినట్లు చెప్పారు.

ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలి



మంత్రి ధర్మానతో వర్సిటీ పాలక మండలి సభ్యులు

• మంత్రి ధర్మాన ప్రసాదరావు

శ్రీకాకుళం రూరల్: ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. పెదపాడులోని క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం అంబేడ్కర్ యూనివర్సిటీ పాలక మండలి సభ్యులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్రంలో ఉన్న అన్ని ప్రభుత్వ వర్సిటీల్లో పాలక మండలి ఉండాలన్నది ప్రభుత్వ నిర్ణయమన్నారు. మంత్రిని కలిసినవారిలో పాలకమండలి సభ్యులు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సురేఖ, చత్రపతి, కొరెడ్ల మాధవి తదితరులు ఉన్నారు.

మంత్రికి వినతి

ఎస్సీ కులంలో ఉన్న 59 జాతులను జనాభా ప్రాతిపదికన ఏ, బీ, సీ, డీలుగా విభజించాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ, ఎంఈఈ, ఎంఎంఎస్ నాయకులు కోరారు. ఈ మేరకు క్యాంప్ కార్యాలయంలో మంత్రి ధర్మాన ప్రసాదరావును శుక్రవారం కలిసి వినతి పత్రం అందజేశారు. మంత్రిని కలిసినవారిలో జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు శ్రీనివాస్ మాదిగ, లోపింటి తేజేశ్వరరావు తదితరలు ఉన్నారు.

పార్కు అభివృద్ధికి చర్యలు

శ్రీకాకుళం: నగరంలో కలెక్టర్ బంగ్లా వెనుకనున్న హౌసింగ్ బోర్డు కాలనీలో కొన్నేళ్ల క్రితం నిర్మించిన పార్కును అభివృద్ధి చేస్తామని నగర కమిషనర్ చల్లా ఓబులేసు తెలియజేశారు. కాలనీలోని ఒక రిజర్వ్ స్థలం అన్యక్రాంతమయ్యే ప్రమాదముందని సీనియర్ జర్నలిస్టు రామకృష్ణ పట్నాయక్, విశ్రాంత ప్రిన్సిపాల్ డేవిడ్ రాజులు కమిషనర్ దృష్టికి తీసుకెళ్లడంతో, శుక్రవారం ఆ ప్రాంతాన్ని సందర్శించారు. ఖాళీ స్థలంలో చిల్డ్రన్ పార్కును ఏర్పాటు చేస్తామని తెలుపుతూ, ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు ఆదేశించారు. అలాగే పక్కనే ఉన్నటువంటి పార్కులో పిచ్చి మొక్కలు మొలవడాన్ని చూసి అధికారులను ప్రశ్నించారు. కరోనా సమయం నుంచి ఈ పార్కు మూతబడి ఉండడంతో పరిస్థితి ఇలా తయారైందని స్థానికులు చెప్పగా, తక్షణమే మొక్కలను తొలగించి పార్కునకు పూర్వ వైభవం కల్పించేలా అభివృద్ధి పనులు చేపట్టాలని ఆదేశించారు. కమిషనర్ వెంట శానిటరీ సూపర్‌వైజర్ గణేష్ తదితరులు ఉన్నారు.



పార్కును పరిశీలిస్తున్న కమిషనర్ ఓబులేసు

పంటల నమోదు శతశాతం పూర్తిచేయాలి

ఎచ్చెర్ల క్యాంపస్: రైతు భరోసా కేంద్రం యూనిట్‌గా ఈ–క్రాప్ నమోదు శతశాతం పూర్తిచేయాలని ఎంపీపీ మొదలవలస చిరంజీవి అన్నారు. ఎచ్చెర్ల మండల వ్యవసాయ సలహా మండలి సమావేశం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు సంబంధించిన సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించాలన్నారు. నారాయణపురం కుడి కాలువ శివారు ఆయకట్టుకు కూడా సాగునీరు సజావుగా అందేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. తోటపాలెం ఎత్తిపోతల పథకం ప్రారంభంపై ప్రభుత్వానికి తీర్మాణం పంపుతున్నట్లు చెప్పారు. పశువులకు సీజన్ వ్యాధులు కాకుండా వ్యాక్సినేషన్ సచివాలయాలు యూనిట్‌గా నిర్వహించాలన్నారు. సమావేశంలో మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు బొడ్డేపల్లి సుధాకర్, వ్యవసాయ అధికారి సురేష్, నాయకులు, ప్రజాప్రతినిధులు ముద్దాడ శంకర్, బగ్గు రాజారావు, శారపు శ్రీరాంమూర్తి, సూర్యనారారయణ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ చిరంజీవి

వీధి కుక్కల నివారణకు పక్కా ప్రణాళిక

శ్రీకాకుళం: పట్టణంలో వీధి కుక్కల నివారణకు గ్రీన్ మెర్సీ సంస్థతో కలిసి పక్కా ప్రణాళికతో పనిచేయడం జరుగుతుందని శ్రీకాకుళం నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు తెలిపారు. ఖాజీపేట ఏబీసీ సెంటర్‌లో ఏబీసీ మానిటరింగ్ నెలవారీ సమీక్షలో శుక్రవారం ఆయన పాల్గొని మాట్లాడారు. అంతకుముందు కార్యాలయ నిర్వాహణ పరిస్థితులను పరిశీలించారు. నగరాన్ని రేబిస్ రహిత ప్రాంతంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంగా గ్రీన్ మెర్సీ, నగరపాలక సంస్థ సంయుక్తంగా పనిచేస్తున్నాయని వివరించారు. ఆగస్టు నెలలో 315 వీధి కుక్కలకు సంతాన నిరోధక శస్త్ర చికిత్సలు జరిగాయని వివరించారు. కార్యక్రమంలో నగరపాలక హెల్త్ ఆఫీసర్ డాక్టర్ వెంకటరావు, పశు సంవర్ధక శాఖ ఏడీ డాక్టర్ కృష్ణారావు, అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ హేమంతకుమార్, నగరపాలక సంస్థ ప్రజారోగ్య సిబ్బంది, గ్రీన్ మెర్సీ సీఈవో రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

డి.మత్స్యలేశంలో అక్షరాస్యత ర్యాలీ



ర్యాలీ చేస్తున్న దృశ్యం

ఎచ్చెర్ల క్యాంపస్: అక్షరాస్యతతోనే సమాజ ప్రగతి సాధ్యమని డి.మత్స్యలేశం పాఠశాల హెచ్ఎం బలివాడ ధనుంజయరావు అన్నారు. అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం సందర్భంగా శుక్రవారం ర్యాలీ నిర్వహించారు.

స్కూల్ గేమ్స్ పోటీలకు ఎంపికలు

గార: మండల స్థాయి స్కూల్ గేమ్స్ పోటీలకు ఈనెల 11, 12 తేదీల్లో ఎంపికలు జరుగుతాయని శ్రీకూర్మం బాలుర ఉన్నత పాఠశాల హెచ్ఎం కృష్ణకుమారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అండర్–14, అండర్ –17 విభాగాల్లో వాలీబాల్, ఖోఖో, కబడ్డీ, అథ్లెటిక్స్, బాల్ బాడ్మింటన్, బాడ్మింటన్, టెన్ని కాయిట్, త్రోబాల్, యోగా వంటి తొమ్మిది అంశాల్లో పోటీలు జరుగుతాయన్నారు. ఎంపికైన క్రీడాకారులు జిల్లాస్థాయి పోటీలకు అర్హత సాధిస్తారన్నారు. 11వ తేదీన బాలుర గేమ్స్, 12వ తేదీన బాలికల గేమ్స్ జరుగుతాయని మండల ఆర్గనైజర్ టి.శ్రీనివాసరావు తెలియజేశారు.

నిష్పక్షపాతంగా సంక్షేమ పథకాలు

• మంత్రి ధర్మాన ప్రసాదరావు

గార: రాష్ట్రంలోని అర్హులందరికీ నిష్పక్షపాతంగా సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. మండలంలోని కొర్లాం సచివాలయం పరిధి కొమరవానిపేట గ్రామంలో సర్పంచ్ వారాధి రవికుమార్ అధ్యక్షతన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. స్థానికుల సమస్యలు తెలుసుకొని, పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ యువ నేత ధర్మాన రామ్‌మనోహర్ నాయుడు, ఎంపీపీ గొండు రఘురామ్, పీస శ్రీహరిరావు, రాష్ట్ర నాటక అకాడమీ డైరక్టర్ ముంజేటి కృష్ణమూర్తి, పీస గోపి, అంధవరపు బాలకృష్ణమూర్తి, అరవల రామకృష్ణ, సుగ్గు మధురెడ్డి, బి.ఎర్రన్న, కెప్టెన్ ఎర్రన్న, తెను కోటి అప్పారావు, టి.అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.



సంక్షేమ పథకాలను వివరిస్తున్న ధర్మాన రామ్‌మనోహర్ నాయుడు

ఎన్నికలకు సన్నద్ధం కావాలి

ఎచ్చెర్ల క్యాంపస్: వైఎస్సార్‌సీపీ శ్రేణులు ఎన్నికలకు సన్నద్ధం కావాలని ఎంపీపీ మొదలవలస చిరంజీవి అన్నారు. తోటపాలెం పంచాయతీలో సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, గ్రామ వలంటీర్లతో శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఓటర్ జాబితాలను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. టీడీపీ నాయకుల అక్రమ ఓట్లు చేర్పులను అడ్డుకోవాలని సూచించారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ పనితీరు, సంక్షేమ పథకాల అమలను తెలియజేయాలన్నారు. జేసీస్ అధ్యక్షులు మూగి శ్రీరాములు, మండల పార్టీ అధ్యక్షుడు ముద్దాడ శంకర్, మండల విప్ బగ్గు రాజారావు, మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు బొడ్డేపల్లి సుధాకర్, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ కళ్లేపల్లి తిరుపతిరావు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

పూర్వవిద్యార్థుల ఔదార్యం



కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు

జి.సిగడాం: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1983–84 విద్యా సంవత్సరంలో చదువుకున్న పూర్వ విద్యార్థులు తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. ఇక్కడ ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ముందుకొచ్చారు. సుమారు రూ. నాలుగు లక్షలతో సైకిల్ షెడ్, ఇతర సదుపాయిలను సమకూర్చారు. వీటిని మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యుడు కాయల రమణ, డిప్యూటీ ఈవో తిరుమల చైతన్య, ఎంఈవో ముళ్ల శ్రీనివాసరావు, స్థానిక సర్పంచ్ ముద్దాడ ఈశ్వరమ్మ శుక్రవారం ప్రారంభించారు. అనంతరం అప్పటి ఉపాధ్యాయులు చిత్తిరి అప్పలనాయుడు, జద్దు శ్రీరామమూర్తి, జగదాంబలను పూర్వ విద్యార్థులు, నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నర్సింహంమూర్తి, పూర్వ విద్యార్థులు పాగిరి శంకరరావు, భూపతి అర్జున్‌రావు, నక్క శశిభూషణనాయుడు, కనకం తిరుపతిరావు ఉన్నారు.

ఆర్‌డీఎస్ఎస్ పనులు ప్రారంభం నేడు

అరసవల్లి: రీవాంప్డ్ డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ స్కీమ్(ఆర్‌డీఎస్ఎస్) కింద జిల్లాలో ఎచ్చెర్ల మండలం పొన్నాడలో ఫేజ్–1 పనులను శనివారం ఉదయం 10 గంటలకు ప్రారంభిస్తున్నామని విద్యుత్ శాఖ ఆపరేషన్స్ ఈఈ ఎస్.బయ్యన్నాయుడు శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ స్కీమ్ కింద గ్రామీణ ప్రాంతం, అలాగే వ్యవసాయ విద్యుత్ లైన్లు ఆధునీకరణ చేయబడతాయని, తొలిఫేజ్‌లో రూ.136.50 కోట్లతో 47 ఫీడర్లు ఏర్పాటు, 11 కేవీ ఫీడర్ బైఫర్‌కేషన్ పనులు ప్రారంభించనున్నామని తెలియజేశారు.

పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ

రణస్థలం: ఓటర్ల జాబితాను సమగ్రంగా రూపొందించినట్టు జిల్లా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఎచ్చెర్ల నియోజకవర్గం ఓటర్ల నమోదు అధికారి పి.మురళీకృష్ణ తెలిపారు. అలాగే వివిధ పార్టీ ప్రజా ప్రతినిధులు సూచించిన పోలింగ్ కేంద్రాలను హేతుబద్ధీకరణ చేయడం జరిగిందని వెల్లడించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో అన్ని పార్టీల ప్రతినిధులతో శుక్రవారం పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణపై శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని 23 పోలింగ్ కేంద్రాలను స్థానచలనం చేశామన్నారు. ఇందులో ఎచ్చెర్ల మండలంలో 17, రణస్థలంలో నాలుగు, జి.సిగడాం, లావేరు మండలాల్లో ఒక్కో కేంద్రాన్ని అన్ని రాజకీయ పార్టీల నాయకుల సూచనల ప్రాప్తికి మార్చడం జరిగిందన్నారు. అలాగే స్వల్ప పేరు మార్పులతో ఎచ్చెర్ల నియోజకవర్గంలో 21 కేంద్రాల పేర్లను మార్చామన్నారు. సమావేశంలో రణస్థలం, లావేరు, ఎచ్చెర్ల, జి.సిగడాం తహసీల్దార్లు సనపల కిరణ్‌కుమార్, దీలీప్ చక్రవర్తి, టి.సత్యనారాయణ, పప్పల వేణుగోపాల్, డీటీ జి.కె.శ్రీనివాస్ ఉన్నారు.

పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

శ్రీకాకుళం అర్బన్: పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని శ్రీకాకుళం ఐసీడీఎస్ గుజరాతిపేట సెక్టార్ సూపర్‌వైజర్ కె.ఉమ అన్నారు. సెక్టార్ పరిధిలోని పెసలవీధి అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ మాసోత్సవాలు శుక్రవారం నిర్వహించారు.